నేడు విద్యుత్‌లో అంతరాయం

ఖలీల్‌వాడి, మే 20 : జిల్లాకేంద్రంలోని వినాయక్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు (మంగళవారం) ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ వీరేశం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉపకేంద్రంలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీని 12.5 ఎంవీఏకు పెంచనున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. వినాయక్‌నగర్, పూలాంగ్, గాయత్రీనగర్, కోటగల్లీ, జెండాగల్లీ, శ్రీనగర్ కాలనీ, షిర్డీ సాయికృపానగర్, 100 ఫీట్ రోడ్డు, పద్మానగర్, హనుమాన్‌నగర్, సాయినగర్, చంద్రనగర్, బడాబజార్, పాటిగల్లీ, యాదగిరి బాగ్ తదితర ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారుల సమావేశం

ఖలీల్‌వాడి, మే 20 : 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ కోసం చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారుల సమావేశాన్ని నేడు (మంగళవారం) నిర్వహించనున్నట్లు ఇంటర్ విద్యాధికారి రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల (ఖిల్లా)లో ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి అధికారులు సకాలంలో పాల్గొనాలని సూచించారు. ఈనెల 25 నుంచి నిర్వహించే ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లాలో మొత్తం 38 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

'ప్రభుత్వ కళాశాలలో చేరండి'

విద్యార్థుల నుంచి అడ్మిషన్లు తీసుకుంటున్న అధ్యాపకులు

కోటగిరి, మే 20 : ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల వసతులు, సౌకర్యాలు, నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కోటగిరి జూనియర్ కళాశాల అధ్యాపకులు వారం రోజుల నుంచి గ్రామాల్లో ఇంటింటా తిరిగి ప్రభుత్వ కళాశాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తున్నారు. కోటగిరి మండలకేంద్రంతోపాటు రాణంపల్లిలో సోమవారం పర్యటించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రమోద్, రాము, ప్రభాకర్, దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక వాహనం పట్టివేత

కోటగిరి, మే 20 : పొతంగల్ మండలకేంద్ర సమీపంలోని మంజీరా నది నుంచి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న బొలెరో వాహనాన్ని పట్టుకున్నట్లు కోటగిరి ఎస్సై సందీప్ తెలిపారు. ఆదివారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పొతంగల్‌లో ఇసుక లోడ్‌తో వెళ్తున్న బొలెరో వాహనాన్ని పట్టుకొని కోటగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. తగు చర్యల నిమిత్తం సంబంధిత అధికారులకు అప్పగించామని ఎస్సై సందీప్ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల ఎత్తును కొలుస్తున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మమత

మోస్రా (చందూర్), మే 20 : మోస్రా మండలంలోని చే నంబర్ తండాలో ఉన్న అంగన్ వాడీ కేంద్రాన్ని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత సోమవారం తనిఖీ చేశారు. చిన్నారులు, బాలింతల ఆరోగ్యం, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఎత్తు, బరువును కొలిపించారు.

26న బ్రాహ్మణ ప్రతిభా పురస్కారాలు

సుభాష్‌నగర్, మే 20 : పదోతరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన బ్రాహ్మణ విద్యార్థులకు ఈనెల 26వ తేదీన ప్రతిభా పురస్కారాలను అందజేయనున్నట్లు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఇందూరు అధ్యక్ష కార్యదర్శులు కిరణ్‌కుమార్ దేశ్‌ముఖ్, రొట్టె సురేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని రైల్వేస్టేషన్‌రోడ్‌లో ఉన్న అఖిల భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలి గీతాభవనంలో పురస్కారాలు అందజేస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 9395354025 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

26న గ్రూప్-1, 2 గ్రాండ్ టెస్ట్

డిచ్‌పల్లి, మే 20 : టీయూలో గోల్కొండ అకాడమీ వారి సహకారంతో గ్రూప్-1, 2 గ్రాండ్ టెస్ట్‌ను ఈనెల 26న నిర్వహించనున్నట్లు గిరిజన శక్తి అధ్యక్షుడు శ్రీను రాథోడ్, ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షుడు సాగర్ నాయక్ తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను రిజిస్ట్రార్ యాదగిరి సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాజేందర్, శ్రీనివాస్‌నాయక్, నరేశ్ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

రోడ్డుపైనే మురికి నీరు

హోన్నాజీపేట్‌లో రోడ్డుపై నిలిచిన మురికినీరు

హోన్నాజీపేట్‌లో ఓ ఇంటి ఎదుట నిలిచిన మురికినీరు

ధర్పల్లి, మే 20 : మండలంలోని హోన్నాజీపేట్‌లో మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తూ ఇండ్ల ఎదుట నిలుస్తున్నది. కాలువ పూడికతో నిండిపోయి మురుగు నీరంతా రోడ్డుపై ప్రవహించడంతో ఆయా కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని హోన్నాజీపేట్ జీపీకి వెళ్లే రోడ్డులో బండమీది గల్లీ వద్ద మురికి కాలువలు పూడికతో నిండిపోయి మురుగునీరంతా రోడ్డుపైనే ప్రవహిస్తున్నది. దుర్గంధ వాసన వస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో అధికారులకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించిన సంగతి తెలిసిందే. అధికారులు తమకేమీ పట్టనట్లుగా నిర్లక్ష్యం వహిస్తుండడంతో సమస్య మరింత అధ్వానంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిస్తే పరిస్థితి మరింత అధ్వానంగా మారుతుందని, అధికారులు స్పందించి రోడ్డు వెంట ప్రయాణం ఎలా చేయాలని కాలనీవాసులు ఆవేదనతో కూడిన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పాఠశాలల్లో మరమ్మతు పనులను పూర్తిచేయాలి

మరమ్మతు పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో బాలకృష్ణ

ధర్పల్లి, మే 20 : అమ్మ ఆదర్శ పాఠశాల కింద నిధులు మంజూరైన పాఠశాల్లో మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీడీవో బాలకృష్ణ సూచించారు. మండలంలోని హోన్నాజీపేట్ ప్రభుత్వ పాఠశాల, బీసీ కాలనీ పాఠశాల, నడిమి తండా, రూప్‌సింగ్ పాఠశాల, వాడి, గోవింద్‌పల్లి తదితర గ్రామాల్లో ఆయన సోమవారం పర్యటించి, పాఠశాలల్లో చేపట్టిన పనులను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద మండలంలోని 25 పాఠశాలలకు కోటీ 9 లక్షల 41 వేల రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. జూన్ 5వతేదీలోగా పనులు పూర్తిచేయాలని సూచించారు. ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులు, నాయకులు వెంకట్‌రెడ్డి, గంగారెడ్డి ఉన్నారు.

లొంక రామలింగేశ్వరాలయానికి విరాళం

సిరికొండ, మే 20 : మండలంలోని లొంక రామలింగేశ్వరస్వామి ఆలయానికి గడ్కోల్ గ్రామానికి చెందిన ఏలాల అరవ్‌రెడ్డి, రాంచందర్ కుటుంబసభ్యులు రూ.50,116 నగదును సోమవారం విరాళం అందజేశారు. దాతలను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాడాల సంతోష్, గంగాధర్, భూపతిరాజ్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

శిఖం భూమిలోనే శివాలయం

- సర్వేనంబర్ 235 భూమితో ఆలయానికి సంబంధం లేదు
- విలేకరుల సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు

డిచ్‌పల్లి, మే 20 : మండలకేంద్రంలోని బస్టాండ్ పక్కన సర్వే నంబర్ 239 శిఖం భూమిలో కాశీ విశ్వనాథ ఆలయం ఉన్నదని, సర్వేనంబర్ 235 భూమితో ఆలయానికి ఎలాంటి సంబంధం లేదని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడారు. అశోక్, మాన్‌సిన్ అనే వ్యక్తులు సర్వేనంబర్ 235లో ఉన్న తమ స్థలాన్ని ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీ సభ్యులు కబ్జా చేస్తున్నారని తప్పుడు ఆరోపణలతో పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఆలయం ఎదుట ఉన్న ఖాళీ స్థలం కూడా సర్వేనంబర్ 239 శిఖం భూమికి చెందినదేనని రెవెన్యూ రికార్డుల్లో ఉందని చెప్పారు. ఒకవేళ ఆలయం ఎదుట ఉన్న ఖాళీ స్థలం సర్వేనంబర్ 235లో ఉందని రెవెన్యూ అధికారులు సర్వే ద్వారా ధ్రువీకరిస్తే సదరు పట్టాదారుకు స్థలాన్ని అప్పగించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టంచేశారు. శిఖం భూమి కబ్జా పాలు కాకుండా అధికారులు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చెంచురెడ్డి, బండి సత్యనారాయణ, బండి జ్ఞానేశ్వర్, రాజారాం, గంగదాస్, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, రాజేందర్, రాజశేఖర్, రాజేశ్, భరత్, చౌకి రాములు, ప్రసాద్, అబ్బులు పాల్గొన్నారు.

ఆలయ భూమికి సంబంధించిన పత్రాలను చూపుతున్న ఆలయ కమిటీ సభ్యులు

నాటుసారా పట్టివేత : ఆరుగురి బైండోవర్

సిరికొండ, మే 20 : మండలంలోని సర్పల్లి తండా, లొంక తండా, తాళ్ల రామడుగు గ్రామాల్లో నాటుసారా స్థావరాలపై సీఐ వేణుమాధవరావు సిబ్బందితో కలిసి సోమవారం దాడులు చేశారు. ఆయా గ్రామాల్లో నాటుసారా కాస్తున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని తహసీల్దార్ రవీందర్‌రావు ఎదుట బైండోవర్ చేశారు. నాటుసారా తయారుచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

ధర్పల్లి మండల వ్యవసాయాధికారిగా వెంకటేశ్

ధర్పల్లి, మే 20 : ధర్పల్లి మండల వ్యవసాయాధికారిగా సిరికొండ మండల వ్యవసాయాధికారి జె.వెంకటేశ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు జిల్లా వ్యవసాయాధికారి సోమవారం ఉత్తర్వులు జారీచేశారని ఎంపీడీవో బాలకృష్ణ తెలిపారు. ధర్పల్లి మండల వ్యవసాయాధికారి ప్రవీణ్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందడంతో ఆయన స్థానంలో సిరికొండ మండల ఏవోకు అదనపు బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు.

నేడు జీలుగ విత్తనాల పంపిణీ

డిచ్‌పల్లి/ ఇందల్వాయి, మే 20 : మండలంలోని రాంపూర్, డిచ్‌పల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో నేడు (మంగళవారం) జీలుగ విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి రాంబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 కేజీల బస్తాకు సబ్సిడీపై రూ.1116 చెల్లించాల్సి ఉంటుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందల్వాయి మండలకేంద్రంతో పాటు నల్లవెల్లి సొసైటీలో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి జీలుగ విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేయనున్నట్లు ఏఈవో ప్రకాశ్‌గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందల్వాయి సొసైటీకి 333 బస్తాలు, నల్లవెల్లి సొసైటీకి 500 బస్తాల విత్తనాలు వచ్చాయని పేర్కొన్నారు.

లీగల్ మెట్రాలజీ దినోత్సవం

ఖలీల్‌వాడి, మే 20 : జిల్లాకేంద్రంలోని పాతగంజ్‌లో లీగల్ మెట్రాలజీ (తూనికలు, కొలతల) దినోత్సవాన్ని అసిస్టెంట్ కంట్రోలర్ నిర్మల్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షుడు మాయాపర్ రాజేశ్వర్ హాజరై మాట్లాడారు. తూనికల, కొలతల విషయంలో వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో సుజాత, సురేందర్‌రావు, నరేశ్, సుస్మిత్, వినియోగదారులు పాల్గొన్నారు.

హోటళ్లలో తనిఖీలు

ఖలీల్‌వాడి, మే 20 : మున్సిపల్ కమిషనర్ మకరంద్ ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ అనురాగ్.. సిబ్బందితో కలిసి నగరంలోని పలు హోటళ్లలో సోమవారం తనిఖీలు చేపట్టారు. వంటగదులను పరిశీలించి, యాజమాన్యాలకు పలు సూచనలు చేశారు. వంట గదిలో శుభ్రత పాటించాలని, లేకపోతే జరిమానా విధించడంతోపాటు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో తనిఖీలో ఎస్సై నటరాజ్‌గౌడ్‌తో పాటు ప్రభుదాస్, సునీల్, శ్రీకాంత్, ప్రశాంత్, మహిపాల్ పాల్గొన్నారు.

ఓ హోటల్‌లో కిచెన్‌ను పరిశీలిస్తున్న అధికారులు

జీలుగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

బాల్కొండ/ఏర్గట్ల/ముప్కాల్, మే 20: రైతులకు 60 శాతం రాయితీపై అందజేస్తున్న జీలుగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ మల్లయ్య అన్నారు. బాల్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం రైతులకు జీలుగ విత్తనాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సొసైటీకి 350 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు తెలంగాణ సీడ్ కార్పొరేషన్ ద్వారా సరఫరా చేశారని తెలిపారు. 30 కిలోల బస్తా రాయితీపై రూ.1116కు రైతులకు ఇస్తున్నట్లు తెలిపారు. ఒక బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుందన్నారు. పచ్చరొట్ట ఎరువులు సాగుతో 15 నుంచి 20 శాతం వరకు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించవచ్చని అన్నారు. పచ్చరొట్ట ఎరువుల వాడకంతో చీడపీడల ఉధృతి తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి అహ్మద్‌పాషా, ఏఈవో నిహారిక, గంగబాపు, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

పచ్చరొట్ట సాగుతో అధిక దిగుబడి

సబ్సిడీపై ఇస్తున్న జీలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏర్గట్ల మండల వ్యవసాయధికారి మహ్మద్ అబ్దుల్ మాలిక్ అన్నారు. మండల కేంద్రంలోని సొసైటీ వద్ద రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాల బస్తాలను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు వరి పంటలో అధిక దిగుబడిని పొందేందుకు జీలుగ విత్తనాలను విత్తుకోవాలని, ఇది పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగపడుతుందని అన్నారు. వరినాటే పొలంలో జీలుగ విత్తుకొని పెరిగిన తర్వాత అందులోనే దున్నివేయాలని సూచించారు. ఈ నేలలో వరి పంట సాగుచేస్తే అధిక దిగుబడి వస్తుందని అన్నారు. రూ.2790 విలువైన జీలుగ విత్తనాల బస్తా సబ్సిడీపై రూ.1116కు లభిస్తుందని తెలిపారు. కావాల్సిన రైతులు పట్టాపాస్ బుక్కు, ఆధార్ కార్డు జిరాక్సులను సొసైటీలో అందజేయలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏఈవో సాయిసచిన్, సొసైటీ సీఈవో జక్కని శ్రీనివాస్, సంఘ సిబ్బంది సాయిపవన్, సతీశ్ గౌడ్, రైతులు పాల్గొన్నారు.

బాల్కొండలో జీలుగ విత్తనాలు అందజేస్తున్న ఏడీఏ మల్లయ్య

ఏర్గట్ల సొసైటీ వద్ద ..

ముప్కాల్ మండలంలోని రెంజర్ల గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రాయితీపై జీలుగు విత్తనాల పంపిణీ ప్రారంభించామని రెంజర్ల సొసైటీ సెక్రటరీ కె.గంగాధర్ తెలిపారు. స్థానిక సొసైటీ ఆవరణలో క్లస్టర్ రైతులకు జీలుగు విత్తనాలు అందజేశామని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. రైతులు పట్టాదారు పాసుబుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను అందజేసి జీలుగు విత్తనాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, సొసైటీ సీఈవోలు క్లస్టర్ రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయానికి బోర్డు ఏర్పాటు

కార్యాలయం గేటు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బోర్డు

ఆర్మూర్‌టౌన్, మే20: 'మున్సిపల్ కార్యాలయం ఎక్కడ' శీర్షికన గత నెల 26న 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద బోర్డును అధికారులు సోమవారం ఏర్పాటు చేశారు.

క్షత్రియ సంఘం ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడిగా రెడ్డిప్రకాశ్

ఆర్మూర్‌టౌన్, మే20: పట్టణంలోని చిన్న బజార్‌లో ఉన్న శ్రీ లక్ష్మీ నారాయణ ఆలయంలో క్షత్రియ (పట్కరి) సమాజ్ పట్టణ అధ్యక్షుడిగా రెడ్డి ప్రకాశ్ సోమవారం ఎన్నికయ్యారు. అనంతరం ఆయనను సమాజ్ సభ్యులు సన్మానించారు.

ప్రభుత్వ కళాశాలలో చేర్పించండి

మోర్తాడ్, మే20: పదోతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలని కోరుతూ కళాశాల అధ్యాపకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. మోర్తాడ్ పక్కనే ఉన్న అంక్సాపూర్, కుకునూర్ గ్రామాల్లో విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల వద్ద అన్నదానం

ఏర్గట్ల, మే 20: మండలంలోని బట్టాపూర్ తండాలోని సంత్ సేవలాల్, జగదాంబా ఆలయాల వార్షికోత్సం సందర్భంగా సోమవారం ఆలయాల వద్ద బంజారాలు భోగ్ భండార్, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమల్లో తండ పెద్దలు భూక్యా తిరుపతి నాయక్, మలావత్ భీమా నాయక్, భూక్యా శివనాయక్, బాదావత్ శివనాయక్, మాలావత్ జగన్ నాయక్, దయానంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్‌డ్ కంపెనీల విత్తనాలే కొనుగోలు చేయాలి

ఎడపల్లి, మే 20: లైసెన్స్ కలిగిన కంపెనీల విత్తనాలే కొనుగోలు చేయాలని డీలర్లు కొనుగోలు చేసి రైతులకు విక్రయించాలని అధికారులు సూచించారు. మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపుల్లో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ నరేశ్ ఆధ్వర్యంలో అధికారులు సోమవారం తనిఖీ నిర్వహించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల వద్దనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని, రసీదుపై జీఎస్టీ నంబర్ ఉన్న రసీదు తీసుకోవాలని సూచించారు. తనిఖీల్లో ఏవో సిద్ది రామేశ్వర్, ఎస్సై వంశీకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

24న కమ్మర్‌పల్లి మండల సర్వసభ్య సమావేశం

మోర్తాడ్, మే20: ఈనెల 24న కమ్మర్‌పల్లి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజశ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు ఎంపీపీ గౌతమీ సుమన్ అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు సకాలంలో హాజరుకావాలని కోరారు.

జూన్ 5లోగా మరమ్మతులు పూర్తి చేయాలి

ఆర్మూర్‌టౌన్, మే20: ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న మరమ్మతు పనులను వచ్చేనెల 5లోగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ రాజు కాంట్రాక్టర్లను ఆదేశించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయన సోమవారం కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో కొనసాగుతున్న పనులపై కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.

కొత్తచెరువుతండాలో పాఠశాలను పరిశీలిస్తున్న అధికారులు

రెంజల్‌లో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్

హెచ్ఎంలతో ఎంపీడీవో సమావేశం

పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. 25 ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పునః ప్రారంభం అయ్యే వరకు అన్ని పనులు పూర్తి చేస్తామని హెచ్ఎంలు తెలిపారు. సమావేశంలో ఎంఈవో రాజగంగారాం పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలి

మోర్తాడ్, మే20: అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతుతున్న అభివృద్ధి పనులను సోమవారం ఎంపీడీవో రాజశ్రీనివాస్, ఏపీఎం కుంటగంగాధర్ పరిశీలించారు. కమ్మర్‌పల్లి మండలంలోని కొత్తచెరువుతండా, ఇనాయత్‌నగర్, నర్సాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో గదు, మరుగుదొడ్ల మరమ్మతు, తాగునీటి సౌకర్యం, విద్యుదీకరణ పనులను పరిశీలించారు. ఈనెల 30లోగా పూర్తి చేయాలని సూచించారు.

పనులను పర్యవేక్షించాలి

రెంజల్, మే 20: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు నాణ్యతగా చేపట్టేలా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాల్సిన బాధ్యత వీవోలదేనని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. మండల సమాఖ్య భవనంలో సమావేశం నిర్వహించారు. ఎంపీవో గౌసొద్దీన్, ఏపీఎం చిన్నయ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, సీసీలు, వీవోలు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 'జోరుగా హుషారుగా'

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రిటైర్డ్ న్యూఢిల్లీ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విక్రమ్ సింహరావు

ఆర్మూర్‌టౌన్, మే20: పట్టణంలోని ఓ గార్డెన్‌లో రోటరీ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో జోరుగా హుషారుగా అనే కార్యక్రమాన్ని సోమవారం రోటరీ కుటుంబ సభ్యుల సమేతంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా న్యూఢిల్లీకి చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విక్రమ్ సింహరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మూర్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు పట్వారీ గోపికృష్ణ సేవా కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తి దాయకమన్నారు. కళాకారులు ఆటాపాటలతో అలరించారు. అనంతరం కళాకారులను సన్మానించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు పట్వారి తులసి, నారాయణ, విజయసారథి, పుష్పకరావు, ప్రవీణ్ పవార్, ఖాందేశ్ సత్యం, శశిధర్, వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులను సీజ్ చేస్తాం

నవీపేట, మే 20: మండలంలో వివిధ గ్రామాల్లో అనుమతులు లేకుండా కొనసాగుతున్న బెల్టు షాపులను సీజ్ చేస్తామని ఎస్సై యాదగిరిగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. బెల్టు షాపులపై దాడులను ముమ్మరం చేసినట్లు తెలిపారు.కొన్ని రోజుల నుంచి అనుమతులు లేకుండా పలు గ్రామాల్లో సాగుతున్న షాపులను టాస్క్‌ఫోర్స్, పోలీసు సిబ్బందితో దాడి చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

PUBLIC NOTICE

General Public/Banks/Financial Institutions, are hereby informed that **Sri.Mohammed Zaheer Ahmed** S/o.Mohammed Buranuddin, Age:55 yrs, Occ: Business, R/o H.No.6-8, Nehru Nagar(Vill),Yedpally (Mdl), Dist. Nizamabad, applicant herein, have approached My client i.e **State Bank of India, Sarangpoor (Br), Nizamabad,** for Sanction of Mortgage Loan, etc, offering below mentioned schedule of property as collateral security.

Originally the Allottees **1. K.Sudhershan Reddy, 2. K.Sreedhar Reddy, 3. K.Pushpavathi Reddy, 4. G.Venkat Narsimha Reddy, 5. Smt.Godavari & 6. K.Subhas Reddy,** Who Constituted the Un-Regd. Partnership Deed, Dt.12.09.1984, under Name and Style M/s. SRI LAXMI KISHAN INDUSTRIES (Regd.No. 1621/1973, Dt.25.06.1973), are absolute owners of the Shed No.B-1, Ext: 2082.422 Sq.yds, situated at Jankampet (Vill), Yedpally(Mdl), Dist. Nizamabad, which was allotted and Registerd by The Andhra Pradesh Industrial Infrastructure Corporation Ltd (APIIC Ltd,) Rep by its Dy. General Manager (Development), through Regd. Sale Deed No.4236/1985.

Thereafter the partners of the above executed another Partnership Deed Dt.31.03.1992, through this **Sri. K.Sudhershan Reddy**, is the Managing Partner and authorized to do all acts, etc. Further the partners of the firm **1. K.Sudhershan Reddy, 2. K.Pushpavathi Reddy, 3. G.Venkat Narsimha Reddy, 4. Smt.Godavari & K.Sudheer Reddy,** decided to dissolve/retire from the firm through Deed of Dissolution Dt.31.03.1995, and Sri. K.Sudhershan Reddy, settled the liabilities/ assets/claims of the members of the firm.

Further **Sri. K.Sudhershan Reddy, Proprietor of M/s. SRI LAXMI KISHAN INDUSTRIES,** sold away the Part of Shed No. B-1,towards Eastern side (consisting G.I Sheet Roof), Ext: 1041.66 Sq.yds, Plinth Are:6872.87 Sq.fts, bearing Part of H.No.6-83, situated at Industrial Estate, Nehru Nagar, Jankampet (Vill), Yedpally(Mdl), Dist. Nizamabad, to **Sri. Moh